## నేరాలను నియంత్రించడానికే సీసీ కెమెరాలు

మాట్లాడుతున్న ఎస్పీ సింధూశర్మ

కామారెడ్డి, సెప్టెంబర్ 6 : నేరాల నియంత్రణ, నిందితులను గుర్తించడానికే సీసీ కెమెరాల ఏర్పాటు ఎంతో ముఖ్యమని ఎస్పీ సింధూశర్మ అన్నారు. కామారెడ్డిలోని పలు ప్రాంతాలు, ప్రధాన రోడ్లలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఎస్పీ సింధూశర్మ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజల భద్రత దృష్ట్యా పట్టణంలోని సిరిసిల్ల రోడ్‌లోని అయ్యప్ప ఆలయ కమాన్, వీక్లీ మార్కెట్, రామారెడ్డి ఎక్స్ రోడ్, పొట్టి శ్రీరాములు విగ్రహం, ధర్మశాల, రైల్వే స్టేషన్, ప్రభుత్వ దవాఖాన, పోలీసు స్టేషన్, అంబేద్కర్ విగ్రహం, నిజాంసాగర్ ఎక్స్ రోడ్, తిలక్ రోడ్, సుభాష్ రోడ్ వద్ద వాణిజ్య వ్యాపారుల సహకారంతో సుమారు 100 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన వారికి పోలీసుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మరిన్ని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి దాతలు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరసింహారెడ్డి, డీఎస్పీ నాగేశ్వర్‌రావు, పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి, ఎస్సైలు, పోలీసు సిబ్బంది, వ్యాపారులు పాల్గొన్నారు.

## వదినను హత్య చేసిన మరిది

యేసుమణి(ఫైల్)

భిక్కనూరు, సెప్టెంబర్ 6 : మహిళ దారుణ హత్యకు గురైన ఘటన భిక్కనూరు మండలంలో చోటు చేసుకున్నది. ఎస్సై సాయికుమార్, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని బాగిర్తిపల్లి గ్రామానికి చెందిన మంద పోచయ్యకు రాములు, సురేశ్ అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. కాగా తండ్రి పేరు మీద నాలుగు ఎకరాల భూమి ఉండడంతో కొంత కాలంగా భూ తగాదా విషయమై అన్నదమ్ముల మధ్య పంచాయితీ నడుస్తోంది. శుక్రవారం రాములు భార్య యేసుమణి(49) ఇంట్లో పనులు చేస్తున్న సమయంలో మరిది సురేశ్ కత్తితో వెనుక నుంచి దాడి చేయగా ఆమె తప్పించుకొని బయటికి పరుగులు పెట్టింది. ఆమెను వెంబడించగా.. చుట్టు పక్కల వారు ఆపే ప్రయత్నం చేశారు. వారిని కూడా కత్తితో బెదిరించాడు. చివరకు యేసు మణిని కత్తితో పొడిచి హత్య చేసి అక్కడి నుంచి పారిపోయాడు. విషయం తెలుసుకున్న సీఐ సంపత్‌కుమార్, ఎస్సై సాయికుమార్ ఘటనా స్థలానికి చేరుకున్నారు. గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనకుండా ఉన్నతాధికారులకు సమాచారం అందించడంతో కామారెడ్డి డీఎస్పీ నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో సర్కిల్ పరిధిలోని ఎస్సైలు స్పెషల్ పార్టీ బలగాలు గ్రామానికి చేరుకున్నాయి. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతురాలి కొడుకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. కాగా నిందితుడు పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం.

## పరిసరాలను శుభ్రంగా ఉంచాలి

భిక్కనూరు, సెప్టెంబర్ 6 : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న అన్ని గ్రామాల్లో డైడే డైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్దమల్లా రెడ్డి గ్రామంలో డీపీవో శ్రీనివాస్, మండల ప్రత్యేకాధికారి రజిత, ఎంపీడీవో రాజ్ కిరణ్‌రెడ్డి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. మాజీ ఎంపీటీసీ సాయాగౌడ్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని పరిరక్షించాలి

### పలుచోట్ల మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

కామారెడ్డిలో మున్సిపల్ సిబ్బందికి మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న నాయకులు

కామారెడ్డి/బీబీపేట్/బాన్సువాడ రూరల్/నస్రుల్లాబాద్/ఎల్లారెడ్డి రూరల్, సెప్టెంబర్ 6 : ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులనే ప్రతిష్టించాలని, పీవోపీ విగ్రహాలు ప్రతిష్ఠించడంతో పర్యావరణానికి హాని జరుగుతుందని అధికారులు, ప్రజాప్రతినిధులు అన్నారు. జిల్లా కేంద్రంలోని ఫారెస్ట్ ఆఫీస్‌లో డీఎఫ్‌వో నిఖిత, మున్సిపల్ కార్యాలయంలో సిబ్బందికి మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందూప్రియ మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు గెరిగంటి లక్ష్మీనారాయణ, ఫారెస్టు డిపార్ట్‌మెంట్ రేంజ్ ఆఫీసర్ రమేశ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. బీబీపేట్‌లో ఛత్రపతి శివాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి గణపతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ హాజరై విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ పెరుమాండ్ల మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా 16 వేల మట్టి వినాయకులను ఫౌండేషన్ ద్వారా అందించామన్నారు. అనంతరం జబర్దస్త్ టీమ్ ఆర్టిస్టులు అనూష, మిమిక్రీ ఆర్టిస్ట్ నాగతేజ అలరించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, అధికారులు, నాయకులు, మహిళలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడ మండలంలోని బోర్లం ప్రాథమిక పాఠశాలలో మట్టి వినాయక విగ్రహాలను విద్యార్థులతో తయారు చేయించారు. ప్రకృతి పర్యావరణానికి మట్టి గణపతులు మేలు చేకూరుస్తాయని ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. ఉపాధ్యాయులు అయ్యాల సంతోష్, చైతన్య, మౌనిక, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. నస్రుల్లాబాద్, బీర్కూర్ మండలాల్లోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులు మట్టి వినాయకులను తయారు చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హన్మాండ్లు, ఫణీంద్ర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన బగళాముఖి పీఠం నిర్వాహకుడు క్రాంతిపటేల్ మట్టి గణపతులను ఉచితంగా పంపిణీ చేశారు. సుమారు 300 వినాయక ప్రతిమలను పంపిణీ చేశామని చెప్పారు. కార్యక్రమంలో పలువురు పట్టణ ప్రముఖులు, వ్యాపారులు పాల్గొన్నారు. ఎల్లారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శ్రీహరి రాజు.. వార్డు కౌన్సిలర్లు, నాయకులతో కలిసి మట్టి గణపతులను పంపిణీ చేశారు. కౌన్సిలర్లు పద్మ శ్రీకాంత్, భూంగారి రాము, అల్లం శ్రీను, నునుగొండ శ్రీనివాస్, శ్రావణ్‌కుమార్, మంచిర్యాల విద్యాసాగర్, సంగని పోచయ్య, గాదె తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలు, మొక్కలను పంపిణీ చేస్తున్న డీఎఫ్‌వో నిఖిత

మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్న షబ్బీర్‌అలీ

ఎల్లారెడ్డిలో మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న బగళాముఖి పీఠం నిర్వాహకుడు క్రాంతి పటేల్

బీర్కూర్ గడి కింది మండల పరిషత్ పాఠశాలలో మట్టి వినాయకులను తయారు చేసిన విద్యార్థులు

బోర్లం ప్రాథమిక పాఠశాలలో..

నస్రుల్లాబాద్‌లో..

## కొత్త కుంటలో చేప పిల్లల విడుదల

భిక్కనూరు, సెప్టెంబర్ 6 : మండలంలోని జంగంపల్లి గ్రామం కొత్త కుంటలో శుక్రవారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సభ్యులు చేప పిల్లలను వదిలారు. కార్యక్రమంలో అధ్యక్షుడు నీరడి రమేశ్, ఉపాధ్యక్షుడు లింగం, డైరెక్టర్లు రమేశ్, స్వామి, శ్రీనివాస్, రాములు, బాలయ్య, బాల్ రాజు, అంజయ్య, రాజు, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

చెరువులో చేప పిల్లలను వదులుతున్న సభ్యులు

## డెయిరీ కళాశాలలో తక్షణ ప్రవేశాలు

కామారెడ్డి, సెప్టెంబర్ 6 : జిల్లా కేంద్రంలో డెయిరీ టెక్నాలజీ కళాశాలలో బీటెక్. డీటీ ఈ నెల 9వ తేదీన స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు కళాశాల అసోసియేట్ డీన్ శరత్ చంద్ర శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డెయిరీ టెక్నాలజీ కోర్సులో ప్రవేశాలకు వ్యవసాయ కుటుంబానికి చెందిన వారికి 9 ఖాళీలు, ఇతర 10 ఖాళీలు ఉన్నట్లు వెల్లడించారు. తక్షణ ప్రవేశాల నిర్వహణ తెలంగాణ పశువైద్య విశ్వ విద్యాలయం పరిధిలోని ఆడిటోరియం హైదరాబాద్‌లో ప్రకియను నిర్వహించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు డాక్టర్ స్వర్ణలత 9533570957 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

## నిధులు కేటాయించాలని వినతి

కామారెడ్డి, సెప్టెంబర్ 6 : కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రహరీ నిర్మాణానికి నిధులు కేటాయించాలని విద్యా ర్థి సంఘ నాయకులు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీకి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు సందీప్‌కుమార్, బీడీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఆజాద్, బీవీఎం రాష్ట్ర కార్యదర్శి జీవీఎం విఠల్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

## తాగునీరు శుభ్రంగా ఉండేలా చర్యలు

బాన్సువాడ, సెప్టెంబర్ 6 : పట్టణంలోని ఫిల్టర్ బెడ్ నుంచి ప్రజలకు సరఫరా అయ్యే తాగునీరు శుభ్రంగా ఉండేలా చర్యలు చేపడుతున్నామని మున్సిపల్ చైర్మన్ గంగాధర్ అన్నారు. మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు, కౌన్సిలర్ కిరణ్‌కుమార్‌తో కలిసి ఫిల్టర్ బెడ్‌ను శుక్రవారం సందర్శించారు.

## ఆర్థికసాయం అందజేత

నస్రుల్లాబాద్, సెప్టెంబర్ 6 : మండలంలోని నాచుపల్లి గ్రామానికి చెందిన గైని స్వాతి, బొప్పాస్‌పల్లి తండాకు చెందిన చవాన్ కిమ్యా ఇటీవల పిడుగుపాటుకు మృతి చెందారు. బీఆర్ఎస్ నాయకులు వారి కుటుంబాలను శుక్రవారం పరామర్శించి ఆర్థికసాయం, వంట సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు జుబేర్, గణేశ్, సాయి, శంకర్, సాయిలు, అంజయ్య, అఫ్రోజ్, అయ్యూబ్, లక్ష్మణ్, గంగారాం, భూమేశ్, అశోక్, నాయకులు పాల్గొన్నారు.

**మాచారెడ్డి మండలంలో..**

మాచారెడ్డి, సెప్టెంబర్ 6 : మండలంలోని నడిమి తండాకు చెందిన భూక్యా శంకర్ ఇటీవల చెరువులో పడి మృతి చెందాడు. బాధిత కుటుంబానికి షబ్బీర్‌అలీ ఫౌండేషన్ ద్వారా రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని శుక్రవారం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కెలోత్ స్వామి నాయక్, భూక్యా రాజు రాథోడ్, చంద్రునాయక్, భాస్కర్, శ్రీను, సంతోష్ పాల్గొన్నారు.

## గౌడ కులస్తులు సంఘటితం కావాలి

కామారెడ్డి, సెప్టెంబర్ 6 : రాజ్యాధికారం కోసం గౌడ కులస్తులు సంఘటితం కావాలని గౌడ జనహక్కుల పోరాట జాతీయ అధ్యక్షుడు నర్సాగౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 22వ తేదీ జిల్లా మహాసభలు నిర్వహిస్తామని తెలిపారు. గౌడ జన హక్కుల పోరాట జిల్లా అధ్యక్షుడు రవీందర్‌గౌడ్, జనరల్ సెక్రటరీ మోహర్‌బాబాగౌడ్, నాయకులు పోచాగౌడ్ పాల్గొన్నారు.

## సోమార్‌పేట్‌లో నీటికి కటకట

### పట్టించుకోని అధికారులు

బోరు ద్వారా వస్తున్న నీటిని పట్టుకుంటున్న గ్రామస్తులు

ఎల్లారెడ్డి రూరల్, సెప్టెంబర్ 6: మండలంలోని సోమార్‌పేట్ గ్రామంలో నీటి సమస్య నెలకొన్నది. నీరు సక్రమంగా సరఫరా కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ విషయమై గ్రామస్తులు శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. గ్రామంలో నీటిని సరఫరా చేసేందుకు ఒక బోరు మాత్రమే ఉన్నదన్నారు. త్రీఫేజ్ విద్యుత్ రాత్రి సమయంలో ఉండకపోవడంతో తాగునీటి ట్యాంక్ నిండడం లేదన్నారు. ఉన్ననీరు గ్రామం మొత్తానికి సరఫరా కావడం లేదన్నారు. ఈ విషయమై అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఇదివరకు పాఠశాలలో ఉన్న బోరుతో నీటిని సరఫరా చేసేవారని, అది చెడిపోవడంతో సింగిల్ ఫేజ్ మోటారు బిగించుకొని పాఠశాలకే వాడుకుంటున్నారని తెలిపారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి అనిల్‌కుమార్‌ను వివరణ కోరగా.. గ్రామంలో నీటి సమస్య ఉన్న విషయం వాస్తవమేనని తెలిపారు. రాత్రి సమయంలో త్రీఫేజ్ కరెంట్ సరఫరా లేకపోవడంతో నీటి సమస్య ఏర్పడిందని, దీనికి తోడు వారం రోజులుగా మిషన్ భగీరథ నీరు సరఫరా కావడం లేదన్నారు. సోమార్‌పేట్ కొత్త కాలనీలో నిరుపయోగంగా ఉన్న బోరుకు మోటరు బిగించి నీటి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

## 'నిమజ్జనానికి ఏర్పాట్లు చేస్తాం..'

ఎల్లారెడ్డి రూరల్, సెప్టెంబర్ 6: వినాయక నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్థానిక పెద్ద చెరువు వద్ద పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేస్తామని మున్సిపల్ కమిషనర్ శ్రీహరిరాజు అన్నారు. నిమజ్జనానికి చేపట్టాల్సిన ఏర్పాట్లను ఆయన బల్దియా కౌన్సిలర్లు, నాయకులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. క్రేన్, గజ ఈతగాళ్లను చెరువు వద్ద అందుబాటులో ఉంచుతామని చెప్పారు. విద్యుత్ ఏర్పాట్లు చేస్తామని చెప్పారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్
WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం 16 K to 18K, ఏజెంట్ కమిషన్ 6K Ph: 9640258899/9640468899.
NT-331758
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్ 200/- మాత్రమే, ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

ఎల్లారెడ్డిలో సన్మానం పొందిన ఉపాధ్యాయులు

ఎల్లారెడ్డి/ లింగంపేట/ రామారెడ్డి, సెప్టెంబర్ 6: ఎల్లారెడ్డిలోని బాలికల ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మండలంలోని పలువురు ఉత్తమ ఉపాధ్యాయులను ఎంఈవో వెంకటేశం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి చాలా గౌరవప్రదమైనదని అన్నారు. మండల ఉపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి, మాన్య, నరేశ్, ముజీబుద్దీన్, నరహరి, సురేశ్, దుర్గయ్య, ప్రమీల, రమాదేవి, లక్ష్మీనర్సయ్య, లలితను సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు రాజేశ్వర్ శర్మ, మహేందర్‌రెడ్డి, శ్రీనివాసులు, వినయ్ కుమార్, ఆంజనేయులు, కృష్ణమూర్తి, రమేశ్ కుమార్, వెంకటి, అనిల్ కుమార్, యదయ్య, ముజీబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. లింగంపేటలోని బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల్లో విధులు నిర్వహిస్తున్న సందీప్‌కుమార్, శైలజ, శ్రీనివాస్, రజిత, రమేశ్, రమాదేవి, సంగమేశ్వర్, అనురాధ, నీలకంఠం, పర్వయ్య, అనిత, సవిత, లావణ్య, రమేశ్‌నాయక్, స్వాతి, బన్సీలాల్, శ్యామల(ఐఈఆర్టీ)కు పూలమాలలు, శాలువాలు కప్పి సన్మానం చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ నరేందర్, ఎంపీడీవో నరేశ్, మండల విద్యాశాఖ అధికారి రామస్వామి, పీఆర్టీయూ టీఎస్ మండల శాఖ అధ్యక్షుడు రవీంద్రశర్మ, ప్రధాన కార్యదర్శి రాజారెడ్డితో పాటు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. రామారెడ్డి బాలికల పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మండలంలోని 25మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. వారికి శాలువాలు కప్పి, జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి డాక్టర్ రాజేశ్వర్, ఎంపీడీవో తిరుపతిరెడ్డి, ఎంఈవో యోసెఫ్, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు ఆనంద్, గోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు బాల్‌కిషన్, రాజు, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

రామారెడ్డి, సెప్టెంబర్ 6: సదాశివనగర్ మండలంలోని పద్మాజివాడి గ్రామానికి చెందిన లక్ష్మణ్(39) అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్సై రంజిత్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. లక్ష్మణ్ టెంట్ హౌస్ నిర్వహిస్తూ జీవిస్తున్నాడు. వ్యాపారం కోసం చేసిన అప్పులు అధికం కావడంతో ఇంట్లో శుక్రవారం ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## జ్వరంతో బాధపడుతూ విద్యార్థిని మృతి

సిద్ధేశ్వరి(ఫైల్)

బిచ్కుంద, సెప్టెంబర్ 6: మండల కేంద్రంలోని రేణుక – సంతోష్ దంపతుల కూతురు సిద్ధేశ్వరి(13) జ్వరంతో మృతిచెందింది. కుటుంబీకులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. సిద్ధేశ్వరి స్థానిక కస్తూర్బాలో 9వ తరగతి చదువుతున్నది. ఆమె జూలై నుంచి జ్వరంతో బాధపడుతున్నది. రెండు పర్యాయాలు ఇంటికి తీసుకెళ్లి దవాఖానలో చూయించారు. ఆగస్టు 28 మరోసారి అస్వస్థతకు గురికావడంతో తల్లిదండ్రులు హైదరాబాద్ తీసుకెళ్లి చూయించారు. పరిస్థితి విషమించి గురువారం సాయంత్రం మృతిచెందింది. కాగా బాలిక డెంగ్యూతో మరణించినట్లు కుటుంబీకులు, గ్రామస్తులు అనుమానం వ్యక్తంచేస్తున్నారు.

## వరి పంట పరిశీలన

వరిని పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

నాగిరెడ్డిపేట, సెప్టెంబర్ 6: మండలంలోని పోచారం, చీనూర్, నిజాంసాగర్ మండలంలోని పలు గ్రామాల్లో వరి పంటను మాల్తుమ్మెద ఏరువాక క్షేత్రం శాస్త్రవేత్తలు జేకే రేవంత్ నాదల్, కో–ఆర్డినేటర్ డాక్టర్ అనిల్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారీ వర్షాలతో వరికి ఎండాకు తెగులు సోకిందన్నారు. ముందస్తు నాట్లు వేసిన ప్రాంతాల్లో ఈ తెగులు ప్రభావం అధికంగా ఉందని తెలిపారు. తెగులు వ్యాపించినప్పుడు నత్రజనిని వాడొద్దని సూచించారు. దీని నివారణకు హైడ్రాక్సైడ్ రెండు గ్రాములు, స్టెప్టోమైసిన్ రెండు గ్రాముల మందును లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. వరి పూత దశలో ఉంటే కాపర్ శీలీంద్ర నాశినులను పిచికారీ చేయొద్దని సూచించారు. చివరి దఫాగా పొటాష్‌ను 15 నుంచి 20 కేజీలు ఒక ఎకరానికి వర్షాలు తగ్గిన అనంతరం వేసుకోవాలని చెప్పారు.

## పోలింగ్ కేంద్రాలు తనిఖీ చేసిన ఎంపీడీవో

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో నరేశ్

లింగంపేట, సెప్టెంబర్ 6: మండలంలోని సురాయిపల్లి, ఒంటర్‌పల్లి, లింగంపేట గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఎంపీడీవో నరేశ్ శుక్రవారం పరిశీలించారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ కేంద్రాల్లో వసతులను తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్, తాగునీటి వసతులను పరిశీలించారు. ఆయనవెంట ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రజనీకాంత్‌గౌడ్

రజనీకాంత్‌గౌడ్

లింగంపేట, సెప్టెంబర్ 6: మండలంలోని ఒంటర్‌పల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న రజనీకాంత్ గౌడ్ పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైనట్లు మండల శాఖ అధ్యక్షుడు రవీంద్ర శర్మ శుక్రవారం తెలిపారు. ఆరు సంవత్సరాలుగా లింగంపేట మండల ప్రధాన కార్యదర్శిగా పని చేసిన ఆయనకు రాష్ట్ర కార్యవర్గంలో అవకాశం కల్పించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రజనీకాంత్‌గౌడ్ మాట్లాడుతూ.. విద్యారంగ అభివృద్ధికి, సంఘం పటిష్టతకు తనవంతు కృషి చేస్తానని చెప్పారు. రాష్ట్ర కార్యవర్గంలో అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దామోదర్‌రెడ్డి, కుశాల్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## డైనేజీ నిర్మాణ పనులు ప్రారంభం

ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 6: పట్టణంలోని 2,11వ వార్డుల్లో డైనేజీ నిర్మాణ పనులను నాయకులు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకుడు విద్యాసాగర్ మాట్లాడుతూ.. రెండు వార్డుల్లో కలిసి రూ.కోటీ 40లక్షలతో డైనేజీల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. డైనేజీల నిర్మాణంతో వార్డుల్లోని మురికి నీటి తరలింపు సులభం అవుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు సాయిబాబా, రాజు, నక్క గంగాధర్, రఫీక్, మామూ తదితరులు పాల్గొన్నారు.

పనులను ప్రారంభిస్తున్న నాయకులు

## బాల్య వివాహాలు చేయడం నేరం

లింగంపేట, సెప్టెంబర్ 6: బాల్య వివాహాలు చేయడం నేరమని బాలల పరిరక్షణ విభాగం సభ్యులు మోహన్, సూర్యప్రకాశ్ తెలిపారు. మండలంలోని పోల్కంపేట గ్రామ ప్రభుత్వ పాఠశాలలో బాలల హక్కులపై శుక్రవారం అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు చేసే తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకుంటారని వెల్లడించారు. అత్యవసర సమయంలో 1098 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు.

## రెండు గ్రామాల్లో వైద్య శిబిరాల ఏర్పాటు

నాగిరెడ్డిపేట, సెప్టెంబర్ 6: మండలంలోని పోచారం, చీనూర్ గ్రామాల్లో శుక్రవారం వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు రోగులను పరీక్షించారు. ఇద్దరి రక్త నమూనాలు సేకరించినట్లు పీహెచ్‌సీ వైద్యాధికారి సృజన్‌కుమార్ తెలిపారు. శిబిరంలో సిబ్బంది దేవీదాస్, అజయ్, అపర్ణ, జ్యోతి, లత, శ్రీదేవి, సాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

**కోమలంచ జడ్పీహెచ్‌ఎస్‌లో..**

నిజాంసాగర్, సెప్టెంబర్ 6: మహ్మద్‌నగర్ మండలంలోని కోమలంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డాక్టర్ సలోని ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూస్తాం..

కాలేజీలో తరగతి గదిని పరిశీలిస్తున్న నాయకులు

నాగిరెడ్డిపేట, సెప్టెంబర్ 6: ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూస్తామని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శ్రీధర్‌గౌడ్ అన్నారు. కాలేజీని కాంగ్రెస్ నాయకులు శుక్రవారం సందర్శించారు. విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావుతో మాట్లాడి తగిన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. నాయకులు రాంచంద్రారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కిష్టయ్య, సుధాకర్, శ్రీకాంత్‌గౌడ్, మసూద్, రాజు పాల్గొన్నారు.

**తహసీల్దార్‌కు సన్మానం..**

నాగిరెడ్డిపేట తహసీల్దార్ శ్రీనివాస్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శ్రీధర్‌గౌడ్, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంచంద్రారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి